
# సంపాదన

కె. కమల



సాయం సమయం.........

దీపాలవేళ :

క్రమంగా నలుదిక్కుల సంజెచీకట్లుపరుచుకుంటున్నాయ్.

తులసి పెరట్లో బావిగట్టుపక్కన మామిడి చెట్టు మొగదలో కూర్చుంది........ ఒంటరిగా.

ఆమెకళ్ళల్లో పల్చగా నీటిపొర క్రమ్మి చుక్కలు చుక్కలుగ చెక్కిళ్ళమీద రాలుతోంది.

ఆకలి కడుపులో నరాల్ని మెలితిప్పుతోంది. ఇప్పటికి రెండురోజులుగ భోజనంలేదు. దాదాపు కటిక ఉపవాసమే ! తల్లి మూడు పూటలా ఇంత "టీ" కాచిఇస్తోంది.

తులసికి పద్దెనిమిదేళ్ళు వుంటాయి. వికశించిన ముద్దబంతి పువ్వులా వుంటుంది. కాని వయసుకుతగినట్లు మనసు వికసించలేదు. ఆ పిల్లకి పుట్టుకతోనే మెదడులో "లోపం" ఏర్పడింది.

జానకమ్మకి ముగ్గురు ఆడపిల్లల తరువాత తులసి కడుపున పడింది. అప్పటికే ఆర్థికంగా కుటుంబం బాగాచితికిపోయింది. దానికితోడు మళ్ళీ ఆడపిల్లే పుడుతుందేమోనన్న భయంతో గర్భంపోవటానికి ఇంత పచ్చకర్పూరం మింగి స్వంతంగా తెలిసీతెలియని నాటువైద్యం చేసుకుంది. దాంతో తులసి పుట్టుకలో లోపం ఏర్పడింది. వైద్యం వికటించింది. పచ్చకర్పూరం మెదడుని తినేసింది. పద్దెనిమిది వసంతాల వయసు పెరిగిందిగాని మనసు పెరగలేదు. తులసి తెలివితక్కువ పిల్లగా లోకజ్ఞానం ఎరగకుండా తయారయ్యింది. ఒక అనర్థం జరగకుండా ఆపాలనుకుంటే రెండు అనర్థాలు జరిగిపొయ్యాయి. దారిద్ర్యం భరించలేక జానకమ్మ చెయ్యబోయిన శిశుహత్యకి శిక్షగా తులసి పెరిగిపెద్దదయి ప్రతిక్షణం తల్లి మనసుకి ప్రత్యక్ష నరకంగా తయారయ్యింది.

కొన్నాళ్ళపాటు స్కూలుకి పంపించారు. కాని ఆతరువాత అదీ అసాధ్యం అనిపించి ఇంట్లోనేవుంచేశారు. తులసి యుక్తవయస్కురాలు అయ్యాక స్కూలుకి పోతానని, పుస్తకాలు కావాలని పేచీపెట్టింది. ఆబాధపడలేక ఐదవతరగతిలో చేర్పించారు, కాని........ పదహారేళ్ళ పిల్ల పలకపట్టుకుని చిన్నపిల్లల మధ్య కూర్చుంటే అంతా గేలిచేసేవారు. దీనికితోడు తులసి వెర్రిచేష్టలుచేసేది. దాంతో స్కూలు 'డిసిప్లీన్' దెబ్బతినేది. ఇంటిదగ్గర సరేసరి.........స్కూల్లోనూ త్రోవలోనూకూడా సరిగ్గా ప్రవర్తించేదికాదు. అణుమాత్రం విద్య అబ్బలేదు సరికదా తులసిమీద వినవచ్చే అభియోగాలు వినివిని విసిగిపోయిన రామ్మూర్తి చివరికి కూతుర్ని బడి మాన్పించాడు. వయసులోవున్న కూతురిమీద ఏతుంటరి కుర్రాడు అయినా అఘాయిత్యం చేస్తాడేమోనన్నభయం జానకమ్మది. అందుకే భర్తని సమర్థించింది.

తులసికి శారీరకంగా ఏలోపంలేదు. చక్కటి అవయవ పుష్టితో కంటికి నదురుగా చూడముచ్చటగా వుండేది. అక్కచెల్లెళ్ళందరిలోకి ఆకర్షణీయమైన రూపం. చక్కని ఛాయ ! లోపంఅంతా మానసికంగానే. అలంకరించిన దేవి విగ్రహంలా ఒకచోట కుదురుగా కూర్చున్నంతవరకే ఆమె గొప్పతనం. తెలివితక్కువ పిల్ల అని చెపితేగాని ఎవరికీ తెలియదు !....

....అశుభం శుభం ఎరుగని అమాయకురాలు తులసి. పాలకి— విషానికి తేడా తెలియదు. పాముని చూపించి పూలదండ అని చెప్పినా నమ్ముతుంది.

జానకమ్మకి ప్రతిక్షణం తులసి గురించే దిగులు ! అందరూ ఆడపిల్లలు ! ఆర్థికంగా బాగాక్రుంగిపోయిన కుటుంబం ! అన్నీ సవ్యంగావున్న పైముగ్గురు ఆడపిల్లలకే పెళ్ళిళ్ళు కాలేదు కూలిపన్లు చేసుకునయినా వాళ్ళబ్రతుకువాళ్ళు బ్రతగ్గలరు. కాని తులసి జీవితం ఎలా తెల్లవారుతుందా ? అని జానకమ్మ కుమిలిపోని క్షణంలేదు ! "భగవంతుడి నిర్ణయానికి ఎదురుతిరిగినందుకు ఇంత శిక్ష ?" అని ఆవేశంగా ఆక్రోశపడుతుంది ఆ మాతృ హృదయం !

అదిచాలదన్నటు పులిమీద పుట్రలా ఆరు నెల్ల క్రితం రామ్మూర్తి ఉద్యోగంకాస్తా పోయింది. భర్త ఉద్యోగం పోవటంతో జానకమ్మ మరీ క్రుంగిపోయింది.

రామ్మూర్తి పనిచేసే ప్రయివేటు కంపెనీ బాగా దివాలాతీసింది. మళ్ళీ ఎక్కడా ఉద్యోగం దొరకలేదు. శతవిధాల ప్రయత్నంచేసి విసిగిపోయి అప్పులవాళ్ళ బాధపడలేక చివరికి రెండునెల్లక్రితం భార్యపేర ఉత్తరం వ్రాసి పెట్టి-ఇల్లువిడిచి వెళ్ళిపోయాడు.

నల్గురు ఆడపిల్లల పెళ్ళిచెయ్యటం, ఆ సంసారభారాన్ని మొయ్యటం అసాధ్యమని తలచిన రామ్మూర్తి పిరికితనంగా ఊళ్ళోంచి పరారుఅయ్యాడు. దాంతో జానకమ్మ పరిస్థితి

రాజారావు బ్రహ్మచారి కావటంతో స్నేహితుల్తో బయటే ఎక్కువగా కాలక్షేపం చేస్తాడు కాని ఈ రోజు కాస్త ఒళ్ళు బడలికగా అనిపించి పెంద్రాళే గదికి వచ్చాడు. రాకరాక తొందరగా ఇంటికి వచ్చినందుకు హఠాత్తుగా ఎదురయిన ఆ దృశ్యాన్ని చూసి ఆనందపడిపోయాడు




మిన్ను విరిగి మీదపడ్డట్టు అయ్యింది. దారిద్ర్యం ఆడపిల్లల పెళ్ళిళ్ళు. సంసారభారం ఒకఎత్తూ —తులసి ఒక్కర్తీ ఒకఎత్తూ అనిపించింది.

అప్పట్నుంచి తినో తినకో నానాతంటాలు పడి ఇల్లునడిపింది. రెండునెల్లు అతిభారంగా గడిచాయి. ఈనెల గడ్డుపోయింది. పైసా అప్పుపుట్టలేదు. అమ్మితే పదిరూపాయలువచ్చే వస్తువేది ఇంట్లో మిగలలేదు. రెండు రోజులుగా ఆకలిబాధని తట్టుకోటానికి టీ నీళ్ళే శరణంఅయ్యాయి.

తులసి తిండి పుష్టిగలది. ఇంట్లో ఎవరు తిన్నా తినకపోయినా తనకి కంచం నిండా కావాలిఅంటుంది. లేదంటే ఇంటిపెంకులు ఎగరగొడుతుంది.

"అథం శుభం ఎరగని పిల్ల. దానికిచెప్పినా తెలియదు" అని తల్లి అక్కలు తులసి కోరి సంత పెట్టేవారు. అందరి మాట ఎలా వున్నా వున్నంతలో తులసిని బాగా చూసేవారు అట్లాంటి ప్రేమని పంచే తల్లి అక్కలు కూడా రెండు రోజులుగా తులసికి "టీ" నీళ్ల ఇస్తున్నారు. తులసికి దుఃఖం ఆగటంలేదు. అది చాలదన్నట్లు ఈ రోజు తులసిని ఒక్కర్తిని ఇంట్లో వదిలేసి అంతా బయటికివెళ్ళారు. రెండు ఇళ్ళల్లో పిల్లల్ని చూసుకుందుకు ఆయాలు, రెండు ఇళ్ళల్లో వంటకి మనుషులు కావాలని తెల్సి పనికోసం జానకమ్మ కూతుళ్లు వెళ్లారు.

"నేనూ వస్తాను...." అంది తులసి.

"చాల్లే! వెర్రిపిల్లవి! నువ్వు కూడా వస్తే ఆ కాస్త పనికూడా దొరకదు. అయినా చాలా దూరం. నువ్వు నడవలేవు. అసలే తిండికూడా లేదు....' అని కసిరారు అక్కలు.

"తులసీ! మా బంగారు తల్లి! మంచిదానివిగా! ఈ ఒక్కసారికి ఇంట్లో వుండుతల్లీ! తొందరగా వచ్చేస్తాం. నీకు మిఠాయి, బిస్కట్లు తెస్తాను. జాగ్రత్తగా తలుపేసుకునిపడుకో.... లేకపోతే ...చింతగింజలు ఆడుకుంటావా!" అంటూ బుట్టెడు చింతగింజలు ముందేసి లాలించి బుజ్జగించివెళ్ళారు. బయటవైపు

నుంచి తాళంపెట్టి వెళ్ళారు. తెలిస్తే ఏడుస్తుందని తులసికి చెప్పలేదు.

వాళ్ళంతా కనుమరుగు అయ్యేదాకా కిటికీ దగ్గర నిల్చుని చూసింది తులసి. కళ్ళల్లోంచి దుఃఖం పొంగివచ్చింది. ఒంటరిగా ఆడుకో బుద్ధికాలేదు. వీధి తలుపు గడియపెట్టి కాస్సేపు ఇల్లంతా కలయ తిరిగింది. నెమ్మదిగా దొడ్డి తలుపు తెరుచుకుని పెరట్లోకి వచ్చింది.

మామిడిచెట్టు చల్లని గాలి విసురుతోంది.

గాలికి కదులుతున్న కొమ్మల్ని చూస్తూ క్రింద ఇసుకలో కూర్చుంది తులసి.

గుబురులో నక్కి కోకిల తియ్యగా పాడుతుంటే గొంతు కలిపి తనూ పాడింది తులసి.

ఇంతలో పడమటి గాలి విసురుగా కొట్టింది.

లేత మామిడి పిందె వచ్చి తులసి ఒళ్ళో పడింది.

సంబరంగా దాన్ని అందుకని కసకసా నమిలింది. పళ్లు పులిసినట్లు అయ్యింది.

చప్పునలేచి హఠాత్తుగా జ్ఞాపకం వచ్చినట్లు గబగబా బావిదగ్గరకి వెళ్ళింది. బొక్కెన ఎత్తి నీళ్ళు తోడింది. "గిలక" కిరకిర చప్పుడు అవుతుంటే చాలా సంతోషం అనిపించింది.

తల్లి, అక్కలు వుంటే తులసిని నీళ్ళతోడనియ్యరు.

"నువ్వు అసలే అర్భంద్రాయిడి! అందులో జారిపడతావ్! ఏ కాలో చెయ్యో విరిగిందంటే ....మా ఖర్మకి అదొక్కటే తక్కువ" అంటారు నెత్తికొట్టుకుంటూ.

కాని....తులసికి బావిలో నీరు చేదటమంటే తగని సరదా!

గబగబా రెండు బొక్కెన్ల నీళ్లు తోడి కాళ్ళు మొఖం కడుక్కుంది. దోసిలినిండా చల్లటి నీళ్లు తాగింది.

ఆకలి తీరినట్లు అనిపించలేదు. కాగా కడుపంతా తిప్పినట్లయ్యింది.



**మందుతో మందు**

"ఏమిటండీ! తాగుడు మళ్ళీ మొదలెట్టారు?" కోపంగా అంది అన్నపూర్ణ.

"అది కాదు అనూ .... డాక్టర్ మందిచ్చారు. దేనితో వేసు కోమంటారంటే టీతో గాని, కాఫీతోగాని వేసుకోమన్నారు. రెండూ అలవాటు లేవన్నాను. నువు దేంతో కావాలంటే దాంతో వేసుకో అన్నారు, అందుకని...." అప్పారావు.

-పి. వీరభద్రరావు (అమలాపురం)

మళ్ళీ దిగాలుపడి చెట్టుకిందకివచ్చి కూర్చుంది.

క్రమంగా సంజె వెలుగు చిక్కబడుతూంది.

ఇంతలో ప్రక్కగది పెరటి తలుపు తెరుచుకుంది.

రాజారావ్ చిన్న తువ్వాలు కట్టుకుని ఒక చేత్తో సబ్బుపెట్టె పట్టుకుని ఈలపాట పాడుకుంటూ బావి దగ్గరకి రాబోయి మామిడిచెట్టు కింద తులసినిచూసి ఆగిపొయ్యాడు!

తల తిప్పి పరిశీలనగా ప్రక్కవాటావైపు చూశాడు.

అలికిడి లేదు.

అసలు సాధారణంగా రాజారావు ఆఫీసు నుంచి ఇంటికివచ్చేసరికి రాత్రి ఎనిమిది దాటుతుంది. ఆ ధైర్యంతోటే జానకమ్మ తులసిని ధైర్యంగా ఇంట్లో వదిలింది. రాజారావు బ్రహ్మచారి కావటంతో స్నేహితుల్తో బయటే ఎక్కువగా కాలక్షేపం చేస్తాడు. కాని ఈ రోజు కాస్త ఒళ్ళు బడలికగా అనిపించి పెంద్రాళే గదికి వచ్చాడు. రాకరాక తొందరగా ఇంటికి వచ్చినందుకు హఠాత్తుగా ఎదురయిన ఆ దృశ్యాన్ని చూసి ఆనందంతో అతని మనసు తబ్బిబ్బు అయ్యింది.

నెమ్మదిగా అడుగుతీసి అడుగువేస్తూ తులసి దగ్గరకి వచ్చాడు.

"తులసీ?" పలకరించాడు.

"ఊఁ........"

"ఏంటీ? అశోకవనంలో సీతలా ఇలా కూర్చున్నావ్? మీ వాళ్లెవరూ ఇంట్లోలేరా?"

"లేరు" అన్నట్లు తల కదిలించింది.


బంగారపు నగల మీద
పక్కా భవనాల తాకట్టుల మీద
అప్పులు ఇస్తుంది



ది ఫ్రూడెన్షల్ కో-ఆపరేటివ్
అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
H.O రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ బ్రాంచి: చిక్కడపల్లి, హైదరాబాద్
ఫోన్: 72695
B.A.P.

బ్రాంచీలు:-
*చిక్కడపల్లి, హైదరాబాదు, ఫోను:- 64200
*సీతాఫల్‌మండి, ఆర్యసమాజ్ బిల్డింగ్, సికింద్రాబాదు. ఫోను: 820569.
*చందూలాల్ బేలా (సుధాటాకీస్ దగ్గర), హైదరాబాదు. (B.A.P.)



ఎలా ?

"మా ఆవిడ కథలు నేను ఫెయిర్ చెయ్యక్కర్లేదోయ్...." అన్నాడు గిరి.

"నిజమా .. మరెలా?" ఆశ్చర్యంగా అడిగాడు రవి.

"మా ఆవిడసలు కథలు రాస్తేగా...." అన్నాడు గిరి.

-ఎల్. లక్ష్మినాయుడు (సింహాచలం)

రాజారావ్ కనుబొమలు పైకిలేచాయ్.

"ఓహో !?"

"..... ..... ..... ....."

"ఎక్కడికి వెళ్ళారు ?"

"మా నాన్న ఉద్యోగం పోయిందిగా?"

"అవును"

"మరి.... ఎక్కడికో వెళ్ళిపోయాడుగా !"

"అవును. అయితే?"

"అందుకని మాఅమ్మ, అక్కలు కూడా ఎక్కడికో వెళ్ళారు. నాకు పళ్ళూ, మిఠాయి, బిస్కట్లు అన్నీ తెచ్చిపెడతానని వెళ్ళారు...." చెప్పటం ఆపి, వూపిరి తీసుకుంది.

"ఐసీ!" అన్నాడు తల తాటిస్తూ రాజారావు. వాతావరణం అర్థమయ్యింది. మునివేళ్ళతో మీసం దువ్వుకుంటూ తులసివైపు పరిశీలనగా చూశాడు. ఆకులచాటున ఒదిగి విరిసీవిరియని గులాబిమొగ్గ జ్ఞాపకం వచ్చింది.

"ఊఁ.... తులసీ! మరి నువ్వు వెళ్ళలేదేం?" పరామర్శించాడు.

ఆ మాటతో తులసి అక్కసంతా బయటికి వచ్చింది. చేతులు తిప్పింది.

"మరే.... నేను అంత దూరం నడవలేనుట! ఆ దొంగముం.........అంతా కలసి నన్ను ఒక్కర్తినే ఇంట్లో వుంచేసి హాయిగా బజారుకు వెళ్ళారు. నన్ను ఎక్కడికీ తీసుకెళ్ళరు. ఎప్పుడూ వీళ్ళే వెళతారు. నీకేం తెలియదు అంటారు నన్ను"

తులసిలో దుఃఖపు కెరటం విరుచుకు పడింది. వెక్కిళ్ళు పెడుతూ చేతులమధ్య మొఖం దాచుకుంది.

"చ్చొ.... చ్చొ.... చ్చొ...." సానుభూతి కురిపించాడు రాజారావ్. తులసికి మరింత




చేతువగా వచ్చి ఆ పిల్ల భుజాలచుట్టూ చేతులు బిగించి దగ్గరికి తీసుకున్నాడు.

"అయ్యయ్యో! ఏడవకు...." అన్నాడు ఓదార్పుగా.

ఆ మాటతో కన్నుమంది తులసి.

"ఏడవకేం చెయ్యను. నాకేమో భలే ఆకలేస్తూంది. అన్నం పెట్టమంటే మా అమ్మ టీనే ఇస్తూంది" అంది అక్కసుగా.

రాజారావ్ తులసి చుబుకంపట్టి అలవోకగా పైకి ఎత్తాడు. తన చేతివ్రేళ్ళతో మృదువుగా ఆమె చెక్కిళ్ళమీద జారుతున్న కన్నీటిని తుడిచాడు.

"తులసీ! నీకు బాగా ఆకలేస్తూందా?" ఆత్మీయంగా అడిగాడు.

"ఊఁ—" తలూపింది.

"అయితే దా.....నా గదికి దా.....నువ్వు తిన్నంత అన్నం పెడతాను. నిన్ననే 'టిన్' నిండా బిస్కట్లు తెచ్చాను. ఇస్తాను దా.... పిచ్చిదానిలా అలా ఏడుస్తారా చెప్పు? ఆకలేస్తే నన్ను అడగాలిగాని....రా!" తొందర చేశాడు.

తులసి అడ్డంగా తలూపింది.

"ఊహూఁ...."

"ఏం?" విస్తుబోతూ చూశాడు.

"మా అమ్మ నీ గదికి ఎప్పుడూ.... వెళ్ళద్దందిగా! నువ్వు పిలిచినా వెళ్ళద్దందిగా!"

ఆ మాటతో నివ్వెరపోయాడు రాజారావ్.

'సీ.... ఇది తెలివితక్కువదా? ఎవడా మాట అన్నది!' మనసులోనే తిట్టుకుంటున్నాడు.

రాజారావు గదిలో వున్నంతసేపూ జానకమ్మ కూతుళ్ళని పెరట్లోకి రానివ్వదు.

"ఆడదానికి కరువుపడినట్లు వెకిలిచూపులు చూస్తాడు ఆ రాజారావు! మీరింట్లో వుండండి తల్లి! నీళ్ళు నే తోడుకొస్తాను. పెళ్ళి చేసుకుందుకు ఎవడూ రాడుగాని ప్రేమించటానికి అంతా తయ్యారే!"

ఒకసారి జానకమ్మ సణుగుడు అదాటుగా బావిదగ్గరకి రాబోయిన రాజారావు చెవినపడింది. పొయ్యిలోపిల్లి లేవన్నాడయినా తన గది ముందుకి వచ్చి పదిరూపాయలు అడుగుతారేమోనని ఎదురు చూశాడు. కాని తను కనుపించగానే 'కీచకుణ్ణి' చూసినట్లు చూస్తారు.

'వీళ్ళ దుంపలు తెగ! కూటికి లేకపోయినా అభిమాన ధనులు....' మనసులోనే తిట్టుకునేవాడు

కాని తులసి అలాగ్గాదు. రాజారావు ఎక్కడ ఎప్పుడు కనిపించినా నవ్వుతూ దగ్గరికి వచ్చి పలకరించేది. తల్లో అక్కలో చూస్తే లోపలికి లాక్కునిపోయేవారు.

అవన్ని జ్ఞాపకం వచ్చి సన్నగా నవ్వుకున్నాడు రాజారావు.

పెదవి నములుతూ కళ్ళెత్తి తులసికేసి చూశాడు.

"తులసీ! మీ అమ్మ నా గదికి వెళ్ళద్దందా?"

"ఊఁ...."

"పోన్లే! ఇప్పుడు మీ అమ్మ లేదుగా! మరి వస్తావా? తింటానికి పెడతాను"

"ఓ!" తులసికి అతని పాయింటు నచ్చింది. హుషారుగా లేచింది.

రాజారావు రెండు పూటలకి సరిపడ ఉదయాన్నే వండుకుంటాడు. పళ్ళెంనిండా అన్నం, కూరా, కాస్త ప్రియా చెట్నీ వేసి తులసిముందు పెట్టాడు. షెల్ఫులోంచి పెరుగుగిన్నె తీసి ఇచ్చాడు.

"తొందరగా తినేయ్! మళ్ళీ మీ అమ్మ వస్తుంది" అని హెచ్చరించాడు.

తులసి ఆశగా అన్నం అంతా అయిదు నిమిషాల్లో తినేసింది. గ్లాసుడు నీళ్ళు తాగింది.

కృతజ్ఞత నిండిన కళ్ళెత్తి రాజారావుకేసి చూసింది.

"ఇప్పుడు ఆకలి తీరిందా?"

"ఊఁ" సిగ్గు పడింది.

"మరి....మరి....తులసీ! నేను మంచివాడినేనా? మీ అమ్మ నన్ను తిడుతుందేమో...."

ఆ మాటలతో తులసి అడ్డంగా తల విసిరింది.

"ఛీ! మా అమ్మకేం తెలియదు నువ్వు చాలా మంచివాడివి. వాళ్ళే చెడ్డవాళ్ళు" అంది.

"గుడ్!" ఆమె చెక్కిలి మీద చిటికె వేశాడు.

"అయితే తులసీ! నేచెప్పినట్లు విన్నావంటే నీకు డబ్బు కూడా ఇస్తాను. ఇందా! ఈ బిస్కట్లు తిను" కొత్త ప్యాకెట్ టిన్నులోంచి తీసి అందించాడు.

"డబ్బా!?" ఆశ్చర్యంగా చూసింది.

"ఊఁ"

"నిజంగానే!" కళ్ళు వెడల్పుగా చేసింది.

"నిజంగానే. నీకెంత కావాలి అడుగు?" కాలు ఆడిస్తూ రెండు చేతులూ కట్టుకుని బల్లకి ఆనుకొన్నాడు.

మునిపంట బిస్కట్లు కొరుకుతూ కళ్ళు గుండ్రంగా తిప్పి ఆలోచన చేసింది తులసి.



జాగా లేదు?

క్రిక్కిరిసిన ప్రయాణీకులతో సిటీ బస్సు వెళుతోంది.

"కాస్త పక్కకిజరగండి....లోపలకెళ్ళాలి" అన్నాడు ఒంటి కాలితో జపంచేస్తున్న జోగారావు అప్పలసామితో.

ఎక్కడికి కెళతావయ్యా జాగాలేకనే నేడుస్తూంటే" అన్నాడు అప్పలసామి.

"ఎందుకయ్యా ఏడుపు. అంత జాగా పెట్టుకుని లేదంటావేం?" పైన కడ్డీ పట్టుకుని గాలిలో వేలాడుతున్న ఆసామీ మండిపడ్డాడు.

-ఎ.ఎస్.వి. రావు (హైద్రాబాద్)


రాయలసీమ B.Ed కాలేజి

14/27-ఎ కమలానగర్, అనంతపురం-515001

(అన్నామలై యూనివర్సిటీ కోర్సు)

ఇది మా కాలేజీ నుండి పోవు '3' వ బ్యాచ్

1981—1982

| | |
|---|---|
| కోర్సు: | ఒక సంవత్సరం: పోస్టల్/ఓరల్ |
| అర్హత; | B.A., B.Com., B.Sc., M.A., M.Com. M.Sc. |
| సెంటర్స్; | అనంతపురం; నెల్లూరు |
| టీచింగ్ ప్రాక్టీస్: | తెలుగు మీడియం |
| ప్రాక్టికల్స్: | తెలుగు మీడియం |

వివరములకు 3-00 రూ॥లు M.O. చేయండి

(CA-521)

## సంగ్రహ ప్రకటనలు

### వివాహ వేదిక

నెలకు రూ 1200 ఆదాయంగల అతనికి 50 సం వయసు, పరిశుభ్రత కల్గి, శేష జీవితాన్ని ప్రశాంతంగా గడిపే శ్రీ మూర్తి భార్యగా కావాలి. చివరిదశలో నా అన్నవారు ఎవరూలేని దీనురాలైనా అనాథ శరణాలయంలో క్రమశిక్షణగల కొంత వర్కు. విద్య విజ్ఞానమునందు శ్రద్ధ కలివుగిండాలి వివరాలకు బాక్సు నెం-386 కేరాఫ్ ఆంధ్రభూమి సచిత్ర వార పత్రికకు వ్రాయండి. (సిఎ-522)

ఒక సోదరుడుండి ఒకే కూతురైన కాన్వెంట్‌లో చదివిన శరమర్షణ, బి ఏ. పూర్తయిన, 153 సెం. మీ ఎత్తున్న అందమైన యువతికి రాడికల్ మానవతావాది. బాగా స్థిరపడి, మంచి చదువున్న. శ్రీవైష్ణవ వరుడు కావాలి వరుడు తన తల్లి (ఏ బ్రాహ్మణశాఖ అయినా) యొక్క రెండవ భర్తకు జన్మించినా, అభ్యంతరంలేదు. ఉచిత రీతిన వివాహం జరుపబడుతుంది. వివరాలకు బాక్సునెం-387, కేరాఫ్ ఆంధ్రభూమి సచిత్ర వార పత్రికకు వ్రాయండి. (సిఎ-523)

* * *

గెజిటెడ్ ఆఫీసర్ తండ్రిగాగల, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన, 22 సం. వయసున్న. బలిజనాయుడు యువతికి డాక్టర్‌గాని. ఇంజనీర్‌గాని, మరి యే వున్నతాధికారి అయినాగాని. భర్తగా కావాలి. వివరాలకు బాక్సు నెం-389 కేరాఫ్ ఆంధ్రభూమి సచిత్ర వారపత్రికకు వ్రాయండి. (సిఎ-524)

### ఫొటోగ్రఫీ

ఫొటోగ్రఫీ అండ్ స్క్రీన్ ప్రింటింగ్ ఇంగ్లీషు, హిందీలో చదవండి.

వివరాలకు వ్రాయండి:-

KALAIMATHI NILAYAM (B)
Nanjaithalaiyur — 639204,
TAMILNADU.
(CA-497 & 498)

### సినిమా

16 ఎమ్. ఎమ్. ప్రొజెక్టరు వున్న వారికి నర్తనశాల, భీష్మ, లవకుశ శారద రాము, ముత్యాలముగ్గు బాల నాగమ్మ, భక్త ప్రహ్లాద, దేవదాసు, భూకైలాస్, సతీసావిత్రి. మల్లీశ్వరి మొదలగు 16 ఎమ్. ఎమ్. సినిమాలు అద్దెకు ఇవ్వబడును. వివరములకు పుష్పాంజలి పిక్చర్స్. విద్యానగర్. హైదరాబాదు-44 (సిఎ-356)

### కావలెను

25 సం.లోపు వయసున్న. బాదరబందీలేని హిందూ యువతి వంట మనిషిగా కావాలి. వసతి భోజన సౌకర్యాలుకల్పించబడును. మోహన్ 12-355 లక్ష్మీనగర్. శాంతినగర్, సికింద్రాబాద్-17కి సంప్రదించండి (సిఎ-527) ❋


"ఎంత కావాలి చెప్పు?"

"ఆఁ పదిరూపాయిలు" అంది వుత్సాహంగా.

"మా అమ్మ నాకు ఎప్పుడూ పది రూపాయిలు ఇవ్వలేదు. నీకు ఖర్చుపెట్టటం రాదు. పారేస్తావ్ అంటుంది. ఐస్ క్రీం వస్తే పది పైసలు ఇస్తుంది. అంతే!" కినుకగా బుంగ మూతి పెట్టింది.

రాజారావ్ పకపకా నవ్వాడు.

"మీ అమ్మ మంచిదికాదు నేనిస్తా తీసుకో. నీ ఇష్టం వచ్చినటు ఖర్చుపెటుకో" పాంట్ జేబులోంచి పర్సు తీసి రెండు పది రూపాయల నోట్లుతీసి ఆమె చేతిలో పెట్టాడు.

గట్టుతెగిన వరదలా తులసిలో ఆనందం!

"భలే.... భలే! నువ్వు చాలా మంచివాడివి. ఇవన్నీ నాకేనా?"

"ఓయస్! నీకే, మరి నే చెప్పినట్లు వింటావా? మీ అమ్మకి ఈ విషయాలేం చెప్పకూడదు. తెల్సిందా?"

"ఉహూఁ చెప్పను." తులసి అతడి చేతిలోంచి డబ్బు తీసుకుని ఓణీ చెంగున ముడి పెట్టుకోంది. ఆ పిల్ల మనసు సంతోషంతో వుక్కిరిబిక్కిరి అయిపోతోంది. కడుపు నిండా అన్నం. చేతినిండా బిస్కట్లు పైగా డబ్బు ఇవన్ని ఇచ్చిన రాజారావ్ మంచివాడు కాక పోవటమేమిటి? అసలు అమ్మకేం తెలియదు. అంతా తనని వెర్రిది అంటారుగాని, అసలు అమ్మే వెర్రిది, అనుకొంది. ఆ క్షణంలో తులసి వదనంలో పట్టరాని ఆనందం నాట్యం చేస్తూంది.

రాజారావు దగరగా వచ్చాడు.

తులసి తలెత్తి "నువ్వు చాలా మంచివాడివి" అంది.

"అవును" నవ్వుతూ నెమ్మదిగా తన రెండు చేతుల మధ్య ఆమెని బంధించి మంచం దగ్గరికి తీసుకువెళ్ళాడు. మోటుగా వున్న అతని చేతి వేళ్లు ఆర్తిగా ఆమె శరీరాన్ని నిమరసాగినయ్.

తులసి వదనంలో వెలుగు మాయం అయ్యింది, ఇంతవరకు తులసికి తండ్రి నీడ తప్పించి వేరే పురుష స్పర్శ ఎరగదు. ఆ చర్య తప్పని తెలియదు గాని అనుభవం కొత్త కావటంతో యంతో బెదిరింది.

"ఇదిగో! ఎందుకూ.... నేను మా ఇంటికి వెళ్ళి పోతాను" అతన్నుంచి విడివడుతూ ఇబ్బందిగా మొఖం పెట్టింది. వేటగాడి చేత చిక్కిన పావురం రెక్కలు టపటపా కొట్టుకున్నట్లు తులసి కనురెప్పలు రెపరెపలాడాయి.

కినుకగా చూశాడు రాజారావు.

"ఇదిగో! నే చెప్పినట్లు వింటానన్నావుగా అయితే నా డబ్బు, బిస్కట్లు నకిచ్చెయ్యి...."

ఆపాటి బెదిరింపుకే భయపడింది తులసి

రాజారావు మెత్తగా ఆమెని లోబరుచుకున్నాడు.

డబ్బు ఎక్కడ లాక్కుంటాడోనన్న భయంతో బెదురుగా అతనికి లొంగిపోయింది తులసి.

ఆ చర్య తప్పని ఆమెకి తెలియదు. ఈ సమాజపు రూపురేఖలు ఏమిటో.... అందులో మగవాడి "అధికారం" ఏమిటో.... స్త్రీల దౌర్భాగ్యం ఏమిటోకూడా ఆపిల్లకి తెలియదు.

కాని.... అన్ని తెలిసిన రాజారావుకి "సంస్కారం" అన్న పదానికి అర్థం తెలియదు. తెలిస్తే.... తులసిలాంటి వెర్రిబాగుల్దాని నిరుపేద జీవితాన్ని కసాయితనంగా మట్టగించి వుండేవాడు కాదు.

చిన్నపిల్లలు ఆటబొమ్మలు చూసి కేరింతలు కొడతారు.

చేపపిల్ల నీళ్ళను చూసి త్రుళ్ళింతలు చేస్తుంది.

పిల్లికి ఎలక ప్రాణంతో చెలగాటం.

మగవాడికి ఆడదాన్ని చూస్తే ఆరాటం!

పావుగంట తర్వాత తలుపుతీసి తులసిని వాళ్ళ ఇంట్లోకి పంపించాడు.

"ఎవరికి చెప్పకేం?" హెచ్చరించాడు.

"ఉహూఁ.... చెప్పనుగా!" కొంగు ముడి విప్పి డబ్బులెక్కెస్తూ సావధానంగా తులసి ఇంట్లోకి వచ్చేసరికి వీధి తలుపు దబ దబా శబ్దం అవుతూంది.

తులసి ఒక్క ఉదుటున వెళ్ళి తలుపు తీసింది.

"ఎక్కడ చచ్చావే! ఇందాకట్నుంచీ తలుపు బాదుతున్నానా. వెర్రిపీనుగా...." జానకమ్మ రుసరుసలాడుతూ లోపలికి వచ్చింది, ఆమె వెంట ముగ్గురు కూతుళ్ళూ వచ్చారు.

మునిపంట బిస్కట్లు కొరుకుతూ మరో చేత్తో డబ్బు పట్టుకుని చెదిరిన జుట్టుతో అస్తవ్యస్తంగా వున్న తులసిమీద అందరి దృష్టి ఏకకాలంలో నిలిచిపోయింది.

అదిరిపాటుతో కెవ్వుమంది జానకమ్మ. మహావృక్షం నేలకి ఒరుగుతున్నట్లు నిలువునా కుప్పకూలుతూ కీచుగా అరిచింది.

"ఓసి పాపిష్టిదానా? నీకెక్కడిదే అంత డబ్బు?"

తులసి గర్వంగా తల ఎగరేసింది.

"సంపాయించా!" ❋